క్లుప్తంగా

వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుమలగిరి : తిరుమలగిరి మండలంలోని రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేస్తామని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2025–26 సంవత్సరానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందజేస్తాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా, చిన్న, సన్నకారు రైతులకు (ఐదు ఎకరాల లోపు) 50 శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ వర్తిస్తుందని వివరించారు. రైతులు ఈ నెల 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తు ఫారంతోపాటు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, అలాగే ట్రాక్టర్ పనిముట్లకు ట్రాక్టర్ ఆర్‌సీ జిరాక్స్ జత చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు వెంకట్‌రెడ్డి, రణధీర్‌రెడ్డి, పీఏసీఎస్ సీఈఓ వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు పరామర్శ


ఆర్థికసాయం అందజేస్తున్న ఎస్పీ నరసింహ

సూర్యాపేట టౌన్ : విధి నిర్వహణలో గాయపడిన కోదాడ పట్టణ కానిస్టేబుల్ నరేష్‌ను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ పరామర్శించారు. అతడి అవసరాల దృష్ట్యా ఆర్థికసాయం అందజేశారు. విధుల నిర్వహణలో ధైర్యంగా ఉండాలని, ఎలాంటి అవాంతరాలు వచ్చినా పోలీసు సిబ్బందికి జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని తెలిపారు. సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఏఓ మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, పోలీస్ సంఘం అధ్యక్షులు రాంచందర్ గౌడ్, ఆర్‌ఎస్‌ఐలు అశోక్, సాయిరాం, కానిస్టేబుల్స్ కొండలు, సుధాకర్ పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి


మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : బూత్‌స్థాయిలో బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి రాజకీయ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కొణతం సత్యనారాయణరెడ్డి, బెల్లంకొండ యాదగిరి, దావీదు, ముత్తయ్య, ఉపేందర్, సుధాకర్, ప్రకాశ్, వెంకటేశ్వర్లు, లింగయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు కంటి వైద్యశిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో శ్రీకంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్‌రావులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఈ వైద్య పరీక్షలకు పెన్షనర్లు, జర్నలిస్టులు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, ఆరోగ్యశ్రీ కార్డుదారులు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

విధుల్లోకి జీపీఓలు

ఆత్మకూర్(ఎస్) : మండల తహసీల్దార్ కార్యాలయంలో వివిధ హోదాలో పని చేస్తున్న సుధాకర్, జహంగీర్, మల్లయ్యలు గ్రామ పాలనా అధికారులుగా నియమితులయ్యారు. వీరిని తహసీల్దార్ అమీన్‌సింగ్ మంగళవార శాలువాలతో సన్మానించారు. నిబద్ధతతో విధులు నిర్వహించి త్వరగా పదోన్నతి పొందాలని ఆకాంక్షిస్తు వీడ్కోలు పలికారు. అదేవిధంగా నూతనంగా మండలానికి కేటాయించిన జీపీఓలు తహసీల్దారు వద్ద విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు.

రూ.1.91లక్షలు పలికిన లడ్డూ


లడ్డూతో మధుకర్‌రెడ్డి, నాయకులు

అర్వపల్లి : గణేష్ ఉత్సవాల సందర్భంగా అర్వపల్లిలో వై జంక్షన్ వద్ద యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద మంగళవారం లడ్డూ వేలం నిర్వహించారు. ఈ వేలంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి రూ.1.91 లక్షలు పాడి లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, ఏఎంసీ డైరెక్టర్ జలంధర్, దల్వాయి శ్రీధర్, మధురాం, నిర్వాహకులు పాల్గొన్నారు. అనంతరం గణేష్ శోభాయాత్రను నిర్వహించారు.

ప్రజాకవి కాళోజీ నారాయణరావుకు నివాళి


భానుపురి : కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్పీ సీఈఓ


భానుపురి : జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో..


తిరుమలగిరి : తహసీల్దార్ కార్యాలయంలో..

సూర్యాపేటటౌన్ : ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి ఎస్పీ నరసింహ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయికుమార్, అడ్మిన్ ఆర్ఎస్ఐ అశోక్, ఏఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

భానుపురి : తెలంగాణ ఉద్యమంలో తన కవిత్వంతో కాళోజీ నారాయణరావు ప్రజలను మమేకం చేశారని జిల్లా పరిషత్ సీఈఓ వీవీ అప్పారావు అన్నారు. మంగళవారం కాళోజీ జయంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి టి.నరసింహులు, డీపీఓ యాదగిరి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్ నాయక్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి దయానంద రాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో..

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను జిల్లా గ్రంథాలయ సంస్థలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు వంగవీటి రామారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ వి.శ్యాంసుందర్‌రెడ్డి, లైబ్రేరియన్ కె.విజయభాస్కర్, అటెండర్ నిర్మల, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేట : చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చందన విద్యాసంస్థ సభ్యులు

సూర్యాపేట : అన్యాయంపై అక్షర సమరం కాళోజీ నారాయణరావు అని చందన నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్యామల అన్నారు. మంగళవారం చందనా గ్రూపు విద్యాసంస్థల ఆధ్వర్యంలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తిరుమలగిరి : కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి తహసీల్దార్ హరిప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుజిత్‌రెడ్డి, జార్జిరెడ్డి, అనిత, సుభద్ర, అశోక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : పుట్టుక నీది.. చావు నీది.. బతుకంతా సమాజానిది అని చాటిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కొనియాడారు. మంగళవారం కాళోజీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు, గోపగాని శ్రీనివాస్, నల్లబెల్లి వెంకటేశ్, వీరునాయక్ పాల్గొన్నారు.


తుంగతుర్తి : కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నాగారం : ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం జ్ఞానేశ్వరచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్‌లో...

పసునూరు మోడల్ స్కూల్‌లో కాళోజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి.చంద్రబాబు, తెలుగు భాషా ఉపాధ్యాయులు లింగరాజు, సోమసుందర్, నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా అర్వపల్లిలోని తహసీల్దాల్ కార్యాలయంలో తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్, కొమ్మాలలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ గోపి మంగళవారం కాళోజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో గిర్దావర్‌లు జలంధర్‌రావు, పాటి వెంకట్‌రెడ్డి, ప్రసన్నతోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నూతనకల్ : తెలంగాణ భాషా ఔన్నత్యాన్ని కాపాడిన మహావ్యక్తి కాళోజీ నారాయణరావు అని ఎంపీడీఓ సునీత అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కాళోజీ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ, సూపరింటెండెంట్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : తెలంగాణ భాషా, సంస్కృతులకు ప్రతీక కాళోజీ నారాయణరావు అని ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. మంగళవారం మండల రీసోర్స్ భవనంలో కాళోజీ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీంద్రబాబు, సంద్యాల వినోద్, సత్యనారాయణ, ఆర్‌పీలు నాగయ్య, శ్రీధర్‌రెడ్డి, విజయ్, సతీష్ పాల్గొన్నారు.


నాగారం: జెడ్పీహెచ్‌ఎస్‌లో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంఈఓ


అర్వపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న సిబ్బంది


పెన్‌పహాడ్ : కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంఈఓ నకిరేకంటి రవి


నూతనకల్ : మండల పరిషత్ కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న సిబ్బంది

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్‌ఎస్

- రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి : సూర్యాపేట జిల్లాకు వస్తున్న గోదావరి జలాల విషయంలో బీఆర్‌ఎస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వారం పది రోజులుగా కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి అంశం రాష్ట్ర ప్రజల ముందుకు వచ్చిందని, దానిపై అసెంబ్లీలో చర్చించి సీబీఐ విచారణకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఈ విచారణపై బీఆర్‌ఎస్ నాయకులు ఎందుకు భయపడుతున్నారని ఆయన ప్రశ్నించారు. గుమ్మడికాయ దొంగలు అంటే భుజాలు తడుముకున్నట్లు ఒక్కొక్క నాయకుడు ఒక్కో రకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీఆర్‌ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఈ ప్రాంతానికి వస్తున్న నీళ్లు కాళేశ్వరం నుంచి వస్తున్నాయా లేదా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి వస్తున్నాయా అనే విషయాన్ని ప్రజలకు స్పష్టం చేయాలని రమేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎల్లంపల్లి నుంచి గోదావరి జలాలు వస్తుంటే, ప్రజలను తప్పుదోవ పట్టించేలా కాళేశ్వరం నీళ్లు వస్తున్నట్లు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డాక్టర్ రాంమూర్తియాదవ్, ధారావత్ వెంకన్న, వెలుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని రంగాల్లో అభివృద్ధి

చివ్వెంల : కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మోదిన్‌పురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు రమేష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో భాగ్యరాజ్, ధరావతు రవి, కున్నం ముత్తయ్య, రజినీకాంత్, శేఖర్, సైదా, రాజశేఖర్, రాయుడు, మహేష్, రామలింగం, జయమ్మ, భావని, లక్ష్మమ్మ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ..

మండల పరిధిలోని గుంజలూరు గ్రామానికి చెందిన కొప్పు రాజీవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో అతడిని టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పరామర్శించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన సంగిరెడ్డి నర్సారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు ‘ఉల్లాస్’

నాగారం : సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు ఉల్లాస్ దోహదపడుతుందని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. నవ భారత్ సాక్షరతా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయులకు, వీఓఏలకు నిర్వహించిన మండల స్థాయి ఉల్లాస్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా మార్చేందుకు కృషి చేయాలన్నారు. సామాజిక చైతన్య కేంద్రాలలో నిరక్షరాస్యులకు స్వచ్ఛంద బోధకుల ద్వారా వయోజన విద్య అందుతోందని తెలిపారు. నిరక్షరాస్యుల్లో చదవడం, రాయడం, అంకెలు గుర్తించడం వంటి కనీస సామర్థ్యాలను పెంపొందించాలని సూచించారు. ప్రాథమిక అక్షరాస్యత, కీలకమైన జీవన నైపుణ్యాలు, ప్రాథమిక విద్య, వృత్తి నైపుణ్యాలు, నిరంతర విద్య వంటివి ఉల్లాస్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్ ప్రధానోపాధ్యాయుడు జ్ఞానేశ్వరచారి, రిసోర్స్‌పర్సన్‌లు బ్రహ్మం, సాలయ్య, ఏపీఎం వెంకన్న, ఉపాధ్యాయులు, వీఓలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు


పట్టణంలోని చందన డీఈడీ కళాశాలలో సన్మానం పొందిన అధ్యాపకులు


అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ బాలునాయక్

సూర్యాపేట : ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు అని చందన డీఈడీ కళాశాల ప్రధానాచార్యుడు జి.శ్రవణ్ కుమార్ అన్నారు. 2025– 2026 డీఈడీ బ్యాచ్ విద్యార్థులు కళాశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి విద్యా సలహా అధికారి గుండా రమేష్ హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులు గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వీరయ్య, రవిబాబు, ఆనందిత పాల్గొన్నారు.

అర్వపల్లి : ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కుంభం ప్రభాకర్, జి. ఇందిర, భూపతి స్వరూపరాణిలను జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో ఎంఈఓ బాలునాయక్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

కాసర్లపహాడ్ జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు దండుగుల యల్లయ్య రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన సందర్భంగా మంగళవారం పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గైగుళ్ల శ్రవన్, వద్దిగళ్ల బన్ని, అజయ్, సందీప్, వెంకటేష్, వేణు, చింటు, నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అలీమొద్దీన్

తిరుమలగిరి : ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు తిరుమలగిరి బ్రాంచి మేనేజర్ ఎస్‌కే అలీమొద్దీన్ అన్నారు. సోమవారం నాబార్డు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంజీవ్‌కుమార్ అధ్యక్షతన విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భవిష్యత్తు ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. చిన్న, చిన్న పొదుపులను ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎస్‌కే షరీఫ్, బ్యాంకు సిబ్బంది భద్రయ్య, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ క్రాంతి కిరణ్‌రెడ్డి, పాఠశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ


విధులు బహిష్కరించి కోర్టు ఎదుట ధర్నా చేస్తున్న న్యాయవాదులు

చివ్వెంల : హైదరాబాద్‌లోని జీడిమెట్ల బార్ అసోసియేషన్ న్యాయవాది సురేష్‌బాబుపై దాడిని నిరసిస్తూ మంగళవారం సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, ఉపాధ్యక్షుడు గుంటూరు మధు, వసంత సత్యనారాయణ పిళ్లే యాదవ్, కాకి రాంరెడ్డి, రాజరికం అనంతకుమార్, తల్లమల్ల హస్సేన్, బాణాల విజయ్‌కుమార్, దొంతర నారాయణ, ఏడిండ్ల అశోక్, కట్ట సుధాకర్, వెంకటేశ్వర్లు, మాంద్ర మల్లయ్య, కంచం చంద్రకాంత్, కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు పుస్తకాల బహూకరణ


ఎంఈఓకు పుస్తకాలను అందిస్తున్న దాతలు

ఆత్మకూరు (ఎస్) : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే గ్రంథాలయ పుస్తక పఠన నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని ఎంఈఓ ధారాసింగ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఏనుబాముల ఉన్నత పాఠశాలకు సూర్యాపేటలోని పిల్లలమర్రి పిన వీరభద్ర కళాపీఠం వ్యవస్థాపకురాలు, కవి, రచయిత్రి, తెలుగు భాషోపాధ్యాయురాలు శీల అవిలేను 60 పుస్తకాలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఫోన్, సోషల్ మీడియాకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. అనంతరం గత నెల 29న తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులు ధారావత్ పవన్, బానోత్ బిందు, గంపల హర్షవర్ధన్, వల్లమల్ల భార్గవిలకు ప్రశంసాపత్రాలు, పుస్తకాలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భరణీకుమార్, శ్రీనివాస్, ఝాన్సీ, మహాలక్ష్మి, వెంకన్న, దేవరాజు, నాగరాజు, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

మావో ఆశయ సాధనకు కృషి చేయాలి



నూతనకల్ : మావో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

నూతనకల్ : ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు మావో ఆశయ సాధనకు కృషి చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. మంగళవారం నూతనకల్ మండల కేంద్రంలో నిర్వహించిన మావో వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి ముప్పాని సుదర్శన్‌రెడ్డి, మందడి భూపాల్‌రెడ్డి, మున్నా అశోక్, దగ్గుల మల్లయ్య, పెద్దింటి శ్రీనివా స్‌రెడ్డి, జటంటి వీరమల్లు, గడ్డం శ్రీను, సత్యం, బత్తుల మల్లయ్య, బాలమల్లు, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట అర్బన్ : చైనా విప్లవోద్యమ నాయకుడు మావో వర్ధంతిని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, నాయకులు బండి రవి, సామ నర్సిరెడ్డి, పిడమర్తి భరత్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గీత కార్మిక సంఘం మహిళా నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా నిమ్మల విజయకుమారి, ప్రధాన కార్యదర్శిగా కుంభం విజయ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జెర్రిపోతుల భవాని, నిమ్మల విజయలక్ష్మి, జ్యోతి, కుంభం పద్మ, నర్సింగ మంజులతోపాటు కార్యవర్గాన్ని ఎన్నుకుని వారికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి అనంతుల నవ్యశ్రీ, గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గిలకత్తుల రమేష్ గౌడ్, గుండగాని సుదర్శన్, సురేష్, రాజేష్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడికి నివాళి

నాగారం : మామిడిపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కనుకు యాగయ్య (65) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్యతోపాటు పలువురు నాయకులు మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించినవారిలో మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుండగాని అంబయ్యగౌడ్, నాయకులు దోమల బాలమల్లు, కూరం వెంకన్న, ఈరేటి అంజి, జంపాల రాజు, తీగుల్ల నాగార్జున, చిప్పలపల్లి పంది తదితరులు ఉన్నారు.

సులభ పద్ధతిలో బోధించాలి

పెన్‌పహాడ్ : తరగతి గదిలో ఏఐ (కృత్రిమ మేధ) యాప్‌ల ద్వారా విద్యార్థులకు సులభమైన బోధనా కృత్యాలు నిర్వహించాలని ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. మంగళవారం మండల రీసోర్స్ భవనంలో జరిగిన కాంప్లెక్స్ సమావేశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు సొంతంగా టీఎల్‌ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) తయారు చేసి దాని ద్వారా విద్యాబోధన చేయాలని సూచించారు. పాఠశాల స్థాయిలో ప్రతి ఉపాధ్యాయుడు ఎఫ్‌ఆర్‌ఎస్ (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం) అటెండెన్స్ 100 శాతం నమోదు చేయాలని కోరారు. అలాగే ప్రతి ఉపాధ్యాయుడు తప్పకుండా డైరీ రాయాలని, పాఠశాలకు వచ్చిన లైబ్రరీ పుస్తకాలను విద్యార్థులు ఉపయోగించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి నాటికి ప్రతి పాఠశాలలో విద్యార్థులందరూ ధారాళంగా చదవడం, తప్పులు లేకుండా రాయడం నేర్చుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం రవీంద్రబాబు, ఆర్‌పీలు నాగయ్య, శ్రీధర్ రెడ్డి, విజయ్, సతీష్, ఉపాధ్యాయులు, సీఆర్‌పీ మామిడి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పనుల పరిశీలన


ఇళ్ల వివరాలు నమోదు చేస్తున్న తహసీల్దార్

అర్వపల్లి : ఉయ్యాలవాడ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను మంగళవారం తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి మొత్తం 110 ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 76 ఇళ్ల నిర్మాణం ప్రారంభమైందని తెలిపారు. ప్రారంభించిన ఇళ్లలో 15 నిర్మాణాలు పూర్తయ్యాయని, 32 ఇళ్లు స్లాబ్ లెవెల్ వరకు వచ్చాయని చెప్పారు. కార్యక్రమంలో గిర్ధావర్ రామరాజు జలంధర్‌రావు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల పంపిణీ

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలంలోని సీతారాంపురం గ్రామానికి కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను మంగళవారం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పంపిణీ చేశారు. లబ్ధిదారులు ఈ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కంచుగట్ల సరిత, పోతరాజు శ్రీనివాస్, రేషన్ డీలర్ బందెల భరత్, వెంకన్న, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

తుంగతుర్తి : మండల పరిధిలోని కొత్తగూడెంలో ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం నిక్షయ్ నివిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 230 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే కొంతమందికి ఎక్స్‌రే తీశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు ఈ వైద్యశిబిరాన్ని పరిశీలించి మాట్లాడారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ వైద్యపరీక్షలు చేయించుకుని వైద్యుల సలహా, సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు లింగమూర్తి, మౌనిక, విజయ్ కుమార్, హెచ్‌ఈఓ రవికుమార్, సిబ్బంది సోమయ్య, యాదగిరి, ఏఎన్‌ఎంలు నాగమణి, మణి, ఆశ వర్కర్లు కొమరమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలని వినతి

నూతనకల్ : ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీఓ సునీతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కందాల శంకర్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అధికారులకు నివేదించడం కోసం పార్టీ ఆధ్వర్యంలో గత నెల 21 నుంచి ఈ నెల 8వరకు సర్వే నిర్వహించినట్లు తెలిపారు. అర్హులకు ఇళ్లు ఇవ్వాలని, వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని, నూతనకల్ నుంచి వెంకెపల్లి, నూతనకల్ నుంచి లింగంపల్లి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బత్తుల జనార్దన్, తొట్ల లింగయ్య, గాజుల జానయ్య, కూసు సైదులు, బాణాల విజయ్‌రెడ్డి, తొట్ల హరీష్, వెంకటమ్మ, రాములమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు